## క్లుప్తంగా

### పశుశాఖ సహాయకులకు శిక్షణ



మాట్లాడుతున్న ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ శ్రీనివాసులు

**బత్తలపల్లి:** గురువారం స్థానిక ప్రాంతీయ పశు వైద్యశాలలో బత్తలపల్లి, తాడిమర్రి మండల లాకు చెందిన రైతు సేవా కేంద్రాల పశుసంవ ర్ధక శాఖ సహాయకులకు బ్లాంకెట్ సర్వే నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. ఏడీ డాక్టర్ శ్రీనివా సులు పాడి రైతుల క్రెడిట్‌లు, పశు బీమా, పశువైద్య సేవలు, శాఖలో కొనసాగుతున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్య క్రమం ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 15 లోపు ఆన్‌లైన్‌లో యాప్ ద్వారా పూర్తి చేయాలన్నారు. వర్షా కాలంలో పాడి పశువులకు వచ్చే వ్యాధు లపై రైతులను అప్రమత్తం చేయాలని సిబ్బం దికి సూచించారు. డి.చెర్లోపల్లి, తాడిమర్రి పశు వైద్యాధికారులు గుర్నాథరెడ్డి, యూనస్, సిబ్బంది పాల్గొన్నారు.

### 26 నుంచి మంత్రాలయానికి ఎక్స్‌ప్రెస్ సర్వీసు

**ధర్మవరం అర్బన్:** స్థానిక ఆర్టీసీ డిపో ద్వారా ఈనెల 26 నుంచి మంత్రాలయానికి కొత్త ఎక్స్ ప్రెస్ సర్వీసు నడుపనున్నట్లు డీఎం సత్యనా రాయణ గురువారం తెలిపారు. బస్సు ఉదయం 5.15 గంటలకు ధర్మవరంలో బయలుదేరి అనంతపురం, గుత్తి, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు మీదుగా మంత్రా లయంకు 11 గంటలకు చేరుకుంటుంద న్నారు. తిరిగి మంత్రాలయంలో 11.30 గంట లకు బయలుదేరి ధర్మవరానికి సాయంత్రం 5.15 గంటలకు చేరుకుంటుందన్నారు. భక్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.

### కాశీనాయన ఆశ్రమానికి విరాళం



విరాళం అందిస్తున్న కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి దంపతులు

**ధర్మవరం అర్బన్:** మండలంలోని గరుడంపల్లి సమీపంలో ఉన్న ధర్మశాస్త్ర కాశీనాయన ఆశ్రమ అభివృద్ధికి 24వవార్డు కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి రూ.25 వేలు విరాళం అందిం చారు. గురువారం ఆశ్రమ అధ్యక్షుడు కనేకంటి శివారెడ్డికి కౌన్సిలర్ గోరకాటి పురుషోత్తంరెడ్డి దంపతులు నగదు అందజేశారు.

### మెనూ ప్రకారం భోజనం అందించండి



వంట గదిని పరిశీలిస్తున్న తహసీల్దార్ జమానుల్లా ఖాన్

**నల్లచెరువు:** విద్యార్థులకు రోజూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అధించాలని తహసీల్దార్ జమానుల్లా ఖాన్ హాస్టల్ సిబ్బం దిని ఆదేశించారు. ఏపీ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ గురు వారం వైద్యారోగ్య సిబ్బందితో కలిసి ఆకస్మికం గా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వంట గదిని, నీటి ట్యాంకులను పరిశీలిం చారు. తాగునీటి ట్యాంకును, హాస్టల్లోని టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేయించాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. సీహెచ్ఓ రామ చంద్రారెడ్డి, వార్డెన్ అనీలా, హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా, వీఆర్ఏలు పతి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న పూల శ్రీనివాసులురెడ్డి

**తలుపుల:** లక్కసముద్రం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి తల్లి వెంకట శివమ్మ గురువారం మృతి చెం దారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా తది తరులు గ్రామానికి చేరుకుని వెంకటశివమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం చెన్నారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ మనో హర్‌నాయుడు, రోశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముందు ప్రవహిస్తున్న నీరు

# నీటి వృథా.. లోపిస్తున్న శుభ్రత

**కనగానపల్లి:** స్వచ్ఛాంధ్ర-స్వర్ణ ఆంధ్ర అంటూ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ కార్యాలయాల ముందే అపరిశు భ్రత, నీరు నిలబడి ఉన్నా పట్టించుకోవడం లేదు. కనగానపల్లి ఎంపీడీఓ కార్యాలయం ముం దు నీటి మడుగు దర్శనం ఇస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంపు నిండటంతో నీరంతా బయటకు వస్తోంది. ఆ నీరంతా కార్యాలయం ముందు చెట్ల కింద నిలబడి నీటిమడుగులుగా తయారవుతున్నాయి. కార్యాలయానికి వచ్చే అధి కారులు, ప్రజలు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. దోమలు వృద్ధి చెందే అవకాశం ఉంది. కుక్కలు అక్కడ చేరడంతో పరిసరాలు అపరిశుభ్రం అవుతున్నాయి.



చెన్నేకొత్తపల్లి ఉన్నత పాఠశాలలో ఓ వైపు ఒరిగిన చెట్టు

# ఒరిగిన చెట్టు.. విరిగితే అంతే..

**చెన్నేకొత్తపల్లి:** మండల కేంద్రంలోని జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఆవరణలో చెట్టు ఓ వైపు ఒరగడంతో ప్రమాదకరంగా తయారైంది. ఇటీ వల వీచిన పెను గాలులకు చెట్టు ఓ వైపునకు ఒరిగి మరో చెట్టుపై పడి నిలిచింది. ఈదురు గాలులు వీచినప్పుడు కొమ్మలు విరిగి నేలకొ రిగే ప్రమాదం ఉంది. ఈ పాఠశాలలో సుమారు 300 మందికి పైగా విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. పాఠశాల పని వేళల్లో విద్యార్థులు వీటి కింద తిరుగుతూ ఉం టారు. ఎటువంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి పక్కకు ఒరిగిన చెట్టును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు



పూజలందుకున్న పెద్దమ్మ తల్లి

**బత్తలపల్లి:** ఆషాఢం అమావాస్య సందర్భంగా గురువారం మండలంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమావాస్య రోజున లక్ష్మీ ఆల యం, శివున్ని బిల్వ పత్రాలు సమర్పించి పూజలు చేస్తే కోరిన కోర్కెలు తీరుస్తారని భక్తుల నమ్మకం. బత్తలపల్లి వడ్డెర కాలనీలో వెలసిన పెద్దమ్మ, లక్ష్మీదేవాలయం, బళ్లారి దుర్గమ్మ, కొల్లా పురమ్మ, పోట్లమర్రి ఆంజనేయస్వామి, మల్లే శ్వరస్వామి, ముష్టూరు ఆంజనేయస్వామి, శివాల యం, గంటాపురం అప్పస్వామి ఆలయంలోనూ పూజలు చేపట్టారు. శుక్రవారం నుంచి శ్రావణ మాసం పూజలు చేపట్టనున్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రాకుంటపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

**తనకల్లు:** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని మండల వైద్యాధికారులు లోకేశ్వర్‌రెడ్డి, ధర్మరాజు అన్నారు. రాకుంటపల్లిలో జాతీయ డెంగీ మాసోత్సవంలో భాగంగా గురువారం ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా తదితర జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాల న్నారు. అనంతరం గ్రామంలోని మంచినీటి ట్యాం కు చుట్టూ, వీధుల్లో నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ పౌండర్ చల్లించారు. ఇంటింటా సర్వే చేయించారు. సర్పంచ్ నాగేంద్ర, మలేరియా సూపర్‌వైజర్ మహబూబ్‌బాషా, సూపర్‌వైజర్ సూర్యనారాయణరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ రెడ్డి, దేశ్‌నాయక్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

- మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ





మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**పుట్టపర్తి అర్బన్:** మహిళలకు చట్టాలపై అవగా హన అవసరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. గురు వారం పుట్టపర్తి లోని సాయి ఆరామంలో జిల్లా స్థాయిలో మహిళల సంక్షేమం, భద్రత, హక్కు లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ రత్న, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఐసీడీ ఎస్ పీడీ శ్రీదేవి,ఆర్డీఓ సువర్ణ, మహిళా డీఎస్పీ ఆదినారాయణ, డిఈఓ కిష్టప్ప, ఎస్ఎస్ఏ పీఓ దేవరాజు హాజరయ్యారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ మాట్లాడుతూ మహిళలు, ఆడ పిల్లలు తమకు ఎదురయ్యే సమస్యలను ధైర్యం గా ఎదుర్కోవాలన్నారు. అనంతరం మహిళల రక్షణ, చట్టాలపై తయారు చేసిన పుస్తకాన్ని, పోస్టర్లను ఆవిష్కరించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి శక్తి యాప్ కు బదులు దిశ యాప్ అని ప్రస్తావించడం గమనార్హం.

# సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

**బత్తలపల్లి:** ఈనెల 31న ధర్మవరంలో జరిగే సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, సీపీఐ మండల కార్యదర్శి బండల వెం కటేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ విడు దల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీసత్యసాయి జిల్లా రెండో మహాసభలను ధర్మవ రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలను కార్మికులు, కర్షకులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. సీపీఐ మండల సహాయ కార్యదర్శులు వడ్డె సన్నపెద్దన్న, సాకే ఓబులేసు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బత్తల నాగభూషణ, రైతు సంఘం మండల కార్య దర్శి సాకే సత్తెప్ప, సీపీఐ మండల సహాయ కార్య దర్శి గుండాల ఓబులేసు, సీపీఐ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

**సోమందేపల్లి:** ఈ నెల 31 నుంచి ధర్మవరంలో జర గనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి రాజ్ గోపాల్ కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాస భల పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చాంద్‌బాషా, నారాయణ స్వామి, అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏ రెన్యూవల్ చేయాలి



పోస్టుకార్డులు చూపుతున్న విద్యార్థులు

**పుట్టపర్తి:** కేంద్ర ప్రభుత్వం నుంచి పేదలకు అం డగా ఉంటున్న ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్ఏ రెన్యూ వల్ చేయాలని విద్యార్థులు కోరారు. ఈమేరకు గురువారం బుక్కపట్నం బాలుర, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు కేంద్ర హోంశాఖ మంత్రికి పోస్టుకార్డులు పంపారు. పేదలకు అండగా నిలు స్తున్న ఆర్డీటీ సంస్థకు వెంటనే ఎఫ్‌సీఆర్ఏ రెన్యూ వల్ చేయాలని కోరారు.

### బాధితుల నిరసన

**హిందూపురం టౌన్:** పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ఎదుట న్యాయం చేయాలంటూ చిన్నారి తల్లిదం డ్రులు నిరసన తెలిపారు. పరిగి మండలం శాసన కోట వద్ద ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ నిర్లక్ష్యంగా నడపటంతో ఊటుకూరుకు చెందిన అఖిల్ బుధవారం మృతి చెందిన విషయం విది తమే. బాధితులు గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీ వద్ద నిరసన తెలిపారు.

### హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం



హోంగార్డ్ భార్య శాంతమ్మకు చెక్కును అందిస్తున్న ఎస్పీ రత్న

**పుట్టపర్తి టౌన్:** మృతి చెందిన హోంగార్డ్ తిరు పాల్ నాయక్ కుటుంబసభ్యులకు ఎస్పీ రత్న ఆర్థిక సాయం అందించారు. తలుపుల మం డలం ఓబీఆర్ తండాకు చెందిన తిరుపాల్ నాయక్ గతనెల 2న అనారోగ్యంతో మృతి చెం దారు. జిల్లాలోని హోంగార్డులు ఒక రోజు వేతనం కింద రూ.4.33 లక్షలు ఇచ్చారు. గురు వారం పోలీస్ కార్యాలయంలో తన చాంబర్‌లో ఎస్పీ తిరుపాల్ నాయక్ భార్య శాంతమ్మకు సదరు చెక్‌ను అందజేశారు. ఏఆర్ డీఎస్పీ శ్రీని వాసులు, ఎస్బీ సీఐ బాలసుబ్రమణ్యంరెడ్డి, ఆర్ ఐలు వలి, మహేష్, హోంగార్డు ఇన్‌చార్జ్ రామాం జనేయులు పాల్గొన్నారు.

# ఘనంగా చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు



ధర్మవరం గీతానగర్‌లో అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



అమ్మవారికి ఉయ్యాల ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**కదిరి టౌన్:** పట్టణంలోని నాగిరెడ్డిపల్లి చౌడేశ్వ రీదేవి ఆలయంలో గురువారం అమ్మవారు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేప ట్టారు. అనంతరం అమ్మవారికి ఉయ్యాల ఉత్సవం నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

**తనకల్లు:** మండల కేంద్రంలోని చౌడేశ్వరీదేవి ఆల యంలో గురువారం అమ్మవారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారు ప్రత్యేక అలంకరణలో భక్తాదులకు దర్శన మిచ్చారు. భక్తులు పూజల అనంతరం తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం భక్తు లకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాటు చేశారు.

**అమడగూరు:** మండలంలో ప్రసిద్ధి గాంచిన చౌడేశ్వరీ అమ్మవారి ఆలయంలో గురువారం అమ్మవారి జయంతిని ఆలయ ధర్మకర్త, మాజీ జెడ్పీటీసీ పొట్టా పురుషోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకం గా అలంకరించి పూజలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**ధర్మవరం అర్బన్ :** పట్టణంలోని గీతానగర్‌లో గురువారం చౌడేశ్వరిదేవి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం చౌడమ్మ కట్ట వద్ద అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం పలు కాలనీల నుం చి మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు వచ్చి అమ్మవారికి సమర్పించారు. అలాగే లక్ష్మీన గర్, రాజేంద్రనగర్‌లోని రాజ్యలక్ష్మి చౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అమ్మవారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు, కుంకుమార్చన తదితర పూజలు చేసిన అనం తరం వివిధ రకాల పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

# వసతి గృహాన్ని శుభ్రంగా ఉంచుకోండి



వసతి గృహంలో కూరగాయలను పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

**చెన్నేకొత్తపల్లి:** మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ కాలేజీ వసతి గృహాన్ని గురువారం మం డల వైద్యాధికారి డాక్టర్ రవినాయక్ సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. వసతి గృహంలో గదులు, వంటగది, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. పరిస రాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. వంటగదిలోని కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించి నాణ్యమైన కూరగా యలతో భోజనం వండాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉందని పలువురు చెప్పడంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొ న్నారు. సింక్‌ల వద్ద ఏర్పాటు చేసిన కుళాయిల్లో నీరు రాకపోవడంతో మరమ్మతులు చేయించాల న్నారు. వసతి గృహంలో సౌకర్యాలు చాలా అధ్వా నంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత పాల్గొన్నారు.

### బాలుడి అదృశ్యం

**అమడగూరు:** ఇంటి నుంచి వెళ్లిన ఓ బాలుడు కని పించకుండా పోయాడు. పోలీసులు తెలిపిన వివ రాల..పత్రివాండ్లపల్లికి చెందిన చంద్ర తన భార్యతో కలిసి బతుకుదెరువు నిమిత్తం బెంగళూ రుకు వలస వెళ్లాడు. మహమ్మదాబాద్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తన కుమారుడు మహేంద్రను ఇంటి వద్దే ఉంచాడు. మంగళ వారం ఇంటి నుంచి వెళ్లిన మహేంద్ర తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు చంద్రకు సమాచారం ఇవ్వగా.. అతను బెంగళూరు నుంచి వచ్చి తెలిసిన వారి వద్ద, బంధువుల ఇళ్లలో ఆరా తీశాడు. అయినా కుమారుడికి ఆచూకీ తెలి యకపోవడంతో గురువారం అమడగూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ రాధా కృష్ణగౌడ్ తెలిపారు.

### పంటల సాగుపై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న ఏఓ నటరాజ్

**పుట్టపర్తి:** ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఏఓ నటరాజ్ సిబ్బందికి సూచించారు. గురువారం బుక్కపట్నం ఏఓ కార్యా లయంలో ఆయన సిబ్బందితో సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతు లకు వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలను తెలియజేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు.

### రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 70 మందికి ఉద్యోగాలు

**పుట్టపర్తిటౌన్:** గోరంట్ల సమీపంలో ఉన్న బెస్ట్ ఇన్నో వేషన్ యూనివర్సిటీలో నిర్వహించిన టాలెంట్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 70 మంది విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు దక్కించుకున్నారు. పవన్ అగ్రిటెక్, లీప్‌పామ్స్, క్యూ-స్పైడర్స్, ఎస్వీఎస్ టెక్, సీవా వంటి కంపెనీల ప్రతినిధులు హాజర య్యారు. ఇందులో పవన అగ్రిటెక్ కంపెనీలో 45 మంది లీప్‌పామ్స్‌లో 10 మంది క్యూస్పైడర్స్‌లో 10 మంది, ఎస్వీఎస్ టెక్ కంపెనీలో ఐదుగురు విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఒక్కో విద్యార్థి రూ.5 లక్షల వార్షిక వేతనం పొందనున్నట్లు యూని వర్సిటీ ప్రతినిధులు తెలిపారు.

### ఆర్డీఓ పర్యటన



అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మహేష్

**ముదిగుబ్బ:** గుడ్డంపల్లి తండా, మంగళమడక, కొం డగట్టుపల్లిలో గురువారం ఆర్డీఓ మహేష్ పర్యటిం చారు. తహసీల్దార్ నారాయణస్వామి, ఆర్ఐ భాస్కర్‌రెడ్డితో అయా గ్రామాల్లో నెలకొన్న సమస్య లపై ఆరా తీసి వాటిని పరిష్కరించారు. అనంతరం జాతీయ రహదారి, ఏపీఐఐసీ కోసం భూములను పరిశీలించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ శివరాముడు

**ముదిగుబ్బ:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉం డాలని సీఐ శివరాముడు ప్రజలకు సూచించారు. గురువారం ఆయన నాగలగుబ్బ గ్రామంలో పర్య టించారు. సీఐ గ్రామస్తులకు సైబర్ నేరాలు ఎలా జరుగతాయో, వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియ జేశారు. ఎవరైనా కొత్తవ్యక్తులు అనుమానాస్పదం గా సంచరిస్తే సమాచారం అందించాలన్నారు.

## సంక్షిప్త సమాచారం

**రేపు వైఎస్సార్‌సీపీ సమావేశం**

**అమడగూరు:** మండలంలోని చౌడేశ్వరీ కల్యాణ మండపంలో శనివారం ఉదయం 9 గంటలకు బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం పై వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ కన్వీనర్ తనకంటి జయప్ప పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హాజరు కాను న్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**పీఎం సూర్యఘర్ యోజనపై అవగాహన**

**చెన్నేకొత్తపల్లి:** మండల పరిధిలోని ఎన్ఎస్ గేట్‌లోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో గురువారం ప్రధానమంత్రి సూర్యఘర్ యోజనపై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు సోలార్ ప్యానల్‌ను ప్రారంభించారు. సోలార్ ద్వారా విద్యుత్ తయా రయ్యే విధానాన్ని సంస్థ సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్, సోలార్ కంపెనీ, బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి**

**నల్లచెరువు:** సకాలంలో సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ జమానుల్లా ఖాన్ డీల ర్లను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో గురువారం డీలర్లతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లా డుతూ రేషన్ డీలర్లు 65 ఏళ్లకుపై బడిన వృద్ధులు, వికలాంగులకు ప్రతి నెలా 26 నుంచి ఇంటి వద్దే సరుకులు పంపిణీ చే యాలన్నారు. ప్రతి నెలా 1 నుంచి 15వ తేదీ లోపు రేషన్ సరుకుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. సీఎస్‌డిటీ వెంకటరెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు రామమోహన్ రెడ్డి, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

**సచివాలయ ఉద్యోగులకు సన్మానం**

**కదిరి అర్బన్:** కేఎస్‌పాళెం సచివాలయంలో పని చేస్తూ బదిలీ అయిన ఉద్యోగులను గురువారం చిగురుమానుతండా సర్పంచ్ లక్ష్మీనాయక్ ఆధ్వ ర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు సేవలను కొనియాడారు.

**రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు**

**బత్తలపల్లి:** కళ్లల్లోకి దుమ్ము పడడంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొని ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల కేంద్రంలో గురు వారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాలు.. బత్తలపల్లి మండలం తంబాపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి, ధర్మవరం పాతూ రుకు చెందిన ముక్తియార్ అనంతపురంలోని కరూరు వైశ్య బ్యాంకులో పని చేసేవారు. గురువారం విధులు ముగించుకుని స్వగ్రామా లకు బైక్‌పై బయలుదేరారు. బత్తలపల్లిలోకి రాగానే గాలి వీచి కళ్లల్లోకి దుమ్ము పడడంతో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయప డడంతో వారిని ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు.

**నేడు 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమం**

**గాండ్లపెంట:** మండలంలోని గాజులవారిపల్లితం డా, చామలగొంది, రెక్కమాను గ్రామాల్లో శుక్రవారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి గురువారం తెలిపారు. గాజులవారిపల్లితండలో ఉదయం 9 గంటలకు, సామలగొందిలో 10.30 గంటలకు, రెక్కమానులో 11.30 గంటలకు నిర్వహిస్తామ న్నారు. కార్యక్రమానికి పార్టీ నియోజకవర్గ సమ న్వయకర్త మక్బూల్ అహ్మద్ హాజరవుతార న్నారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.